పెర్కకొండారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం పెర్కకొండారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో 2003-2004 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు.20 ఏండ్ల తర్వాత కలుసుకున్న వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారి కుటుంబాల యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుకొని ఆనందం వ్యక్తం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన అప్పటి గురువులను సన్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వీరారెడ్డి, శాంబయ్య,సత్తయ్య, విద్యాసాగర్, గోపాల్, ఫిరోజ్, యాదప్రియ, విజయలక్ష్మి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

న్యాయం చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో తన భూమిని ఎంపల్ల పురుషోత్తంరెడ్డి అక్రమంగా కబ్జా చేసి, తన భూమిని తనకు కాకుండా చేస్తున్నాడని ఎంపల్ల సంధ్యారాణి ఆరోపించారు. ఆదివారం ఆమె మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.కొన్నేళ్లుగా తన భూమిని పురుషోత్తమ్‌రెడ్డి లీజుకు తీసుకొని కొంతకాలం సేద్యం చేసుకుని ఇప్పుడు ఆ భూమి తనదే అంటున్నాడని వాపోయింది.ఈవిషయంలో గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడినప్పటికీ తను వారి మాటలు వినిపించుకోకుండా ఏం చేసుకుంటావో చేసుకో అని మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొంది.దీంతో శాలిగౌరారం పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపింద్సి విషయంపై మండల రెవెన్యూ అధికారులు మండల పోలీస్ అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని సంధ్య అధికారులను కోరారు.

రైతు భరోసాకు నిధులు కేటాయించి విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



2023 శాసనసభ ఎన్నికలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు రైతు భరోసాకు నిధులు కేటాయించి రైతుల అకౌంట్లలో డబ్బు జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక దొడ్డి కొమురయ్యభవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని ఆగస్టులో ఏకకాలంలో చేయాలని, జూన్‌లో వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకర్లను ఆదేశించాలన్నారు. రైతు భరోసాతో పాటు రైతు బీమా, పంటల బీమా కూడా రాష్ట్ర ప్రభుత్వమే చేయాలని కోరారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ భూములను సేద్యం పనులు ప్రారంభిస్తుండగా అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఏయే విత్తనాలు, ఎరువులను వాడాలో రైతులకు వ్యవసాయ అధికారులు తెలియజేయాలని కోరారు. ధరణిలో భూ సమస్యలపై రైతులు పెట్టుకున్న ఆర్జీలను కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. గుంతలుపడిన గ్రామీణ అంతర్గత రోడ్ల మరమ్మతులు చేయాలని కోరారు.కొత్తగా ఎన్నికైన నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) శుభాకాంక్షలు తెలియచేస్తుందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు సభ్యులు చొరవ చూపాలన్నారు.వేసవిలో ఉపాధి పనులు చేసిన కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశ ప్రారంభానికి ముందు ఇటీవల కాలంలో మృతి చెందిన సీపీఐ(ఎం) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పెన్నా అనంతరామశర్మ, సీనియర్ నాయకులు నన్నూరు అంజిరెడ్డితో పాటు ఈనాడు సంపాదకులు, రామోజీ సంస్థల చైర్మెన్ చెరుకూరి రామోజీరావుకు సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సమావేశంలో తుమ్మల వీరారెడ్డి, డి.మల్లేశం, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్రా అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారంజజజ శనివారం రాత్రి ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 40 నుండి 45 సంవత్సరాలు గల అతను, ఒక ట్రాన్స్ జెండర్ ఇద్దరు నార్కట్ పల్లి గ్రామ శివారులోని పంజాబీ ధాబా ఎదురుగా ఉన్న ఎన్ హెచ్ 65 రోడ్డును దాటుతుండగా అదే సమయంలో హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం రోడ్డు దాటుతున్న ఇద్దరు వ్యక్తులకు ఢీకొట్టగా గుర్తు తెలియని మగ వ్యక్తి తలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు.ట్రాన్స్‌జెండర్‌కు స్వల్ప గాయాలయ్యాయని డయల్ 100 కాల్ రాగా,100 కాల్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శ్రీను, శివ వెళ్లి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని ప్రయివేట్ అంబులెన్స్ ద్వారా నలగొండ మార్చురికి తరలించారు.గాయాలైన వ్యక్తిని కూడా హాస్పటల్ తరలించారు. గుర్తుతెలియని వ్యక్తి గురించి ఎవరూ రానందున డయల్ 100 కాల్ పీసీ శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

నేడు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ
- ఇంటింటికి కరపత్ర ప్రచారం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జాతీయ ఉపాధి హామీచట్టం రక్షణ కోసం నేడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు.ఆదివారం నల్లగొండ పట్టణం 11వ వార్డు అర్బన్ కాలనీలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సు కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేయడంతో పాటు ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన జాతీయ ఉపాధి హామీచట్టానికి బీజేపీ ప్రభుత్వం క్రమంగా బడ్జెట్ తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ రక్షణ కోసం, కార్మికులకు పనిముట్లు అందించాలని,పని ప్రదేశాలలో వాటర్, టెంట్, మెడికల్ కిట్టు సదుపాయాలు కల్పించాలని రోజుకూలి రూ.600, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పాత బకాయిలు అందించాలని, పారా, గడ్డపార, తట్టలు కార్మికులకు ప్రభుత్వము ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి పట్టణ పేదలకు పని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్డె ధనమ్మ మోగిలిపాలేపు ఇందిరా, వరికుప్పల తిరుపతమ్మ, నిరంజన్, మానక పద్మ, పర్వతం బొందయ్యవడ్డె రాంరెడ్డి, కంకణాల విజయ, సంధ్య, బోడిగ పార్వతమ్మ మల్లయ్య, గోల్కొండ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగలో ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో బొడ్రాయి పండగ వార్షికోత్సవం, కోట మైసమ్మ, కట్టమైసమ్మ, మారెమ్మ తల్లి ఆలయాలలో వార్షికోత్సవాలను ఆదివారం ఆ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద, ఆయా ఆలయాల వద్ద జరిగిన కార్యక్రమాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించుకునే పండగలతో గ్రామస్తులలో ఐక్యమత్యం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యాక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ నూతి వెంకటేశం, తెల్వూరి సైదులు, మారగోని అంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, కుక్కల మోహన్, కోనేటి యాదగిరి, బెల్లి సత్తయ్య, సిల్వరు శేఖర్ పాల్గొన్నారు.

పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 7వ వర్ధంతి

నవతెలంగాణ-చండూరు



మున్సిపల్‌కేంద్రంలో ఆదివారం మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 7వ వర్ధంతి నిర్వహించారు. ఆ మహనీయుని విగ్రహానికి ఆయన కూతురు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించి మునుగోడు శాసనసభ్యులుగా, మంత్రి గా, రాజ్యసభ సభ్యులుగా రాష్టానికి, నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు.పార్టీలకు అతీతంగా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న మహనీయుని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయసాధన కోసం పనిచేయాలని కోరారు. తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో జీవితమంతా ప్రజాసేవకు అంకితం చేస్తానని చెప్పారు.మున్సిపల్ చైర్మెన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు.బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు రావిరాలనగేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, తేలుకుంట్ల జానయ్య, కట్ట అంజయ్య, తేలుకుంట్ల చంద్రశేఖర్, పున్న సైదులు, ఇరిగి రామన్న, గండూరి నగేష్, ఇరిగి రామకృష్ణ, రావిరాల నగేష్, కొలుగూరి రాంగోపాల్, రాపోలు జగదీష్, స్వామిగౌడ్, భూతరాజు యాదగిరి, కొత్త అంజిబాబు, అన్నెపర్తి యాదగిరి, సురేష్, శ్రవణ్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలపై తీన్మార్ మల్లన్న ఆత్మపరిశీలన

- లీడ్ రాలేదని ఆరా తీయడంతో వెలుగులోకొచ్చిన పైసల పంచాయితీ
- అభ్యర్థి వద్ద రూ.60 లక్షలు వసూలు చేసిన ఓ యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్
- మల్లన్న టీంకు దొరికిన సదరు వ్యక్తి
- సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వైనం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉపఎన్నిక తీవ్ర ఉత్కంఠ మధ్య కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీబీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మధ్య హోరాహోరి పోరు నడిచింది. నల్లగొండ పట్టణంలో దుప్పలపల్లి గిడ్డంగులో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పై గత మూడు రోజులు లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లు తో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేశారు.కాంగ్రెస్ ప్రాబల్యం కలిగిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవాల్సి ఉన్నా నలగొండ అసెంబ్లీ పరిధిలో పట్టభద్రులు ఓటును కాంగ్రెస్‌కు రెండవ ప్రాధాన్యత ఓట్లు వేశారు. దీంతో నల్లగొండ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఫలితాలపై కొత్త పంచాయితీ తెరలేపింది.ఆ ఫలితాల తీరుపై పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆత్మ పరిశీలనలో పడ్డారు. మొదటి ప్రాధాన్యతలోనే విజయం సాధిస్తానని ధీమాలో ఉన్న మల్లన్నకు నల్లగొండ నియోజక వర్గం నుంచి మెజార్టీ రాకపోవడంతో అసలు పైసల పంచాయితీ వెలుగులోకి వచ్చింది. నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ద్వారా పట్టభద్రులకు డబ్బులు ఇస్తానని నమ్మబలికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వద్ద ఓ యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ రూ. 60 లక్షలు వసూలు చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సదరు కాంగ్రెస్ అభ్యర్థి దగ్గర వసూలు చేసిన డబ్బులను పట్టభద్రులకు ఇవ్వకుండానే ఆ జర్నలిస్ట్ అజ్ఞాతంలోకి వెళ్ళాడు. అజ్ఞాతంలోకి వెళ్లిన జర్నలిస్ట్ ను దొరక పట్టేందుకు మల్లన్న టీం రంగంలోకి దిగి సదరు జర్నలిస్టును పట్టుకొని చితక బాదినట్టు సమాచారం. మల్లన్న వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని జర్నలిస్టుపై మల్లన్న టీం సభ్యులు ఒత్తిడి చేస్తున్నట్లు వినికిడి. అభ్యర్థి వద్ద తీసుకున్న డబ్బులు పట్టభద్రులకు ముట్ట చెప్పినట్టు జర్నలిస్ట్ చెబుతున్న వైనం. ఇట్టి విషయంపై నిజనిర్ధారణ ఏమిటో తెలియాల్సి ఉంది.



పైసలు పంచకపోవడమే కొంపముంచిందా....

గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండవ స్థానంలో ఉన్న తీన్మార్ మల్లన్న నేడు జరిగిన ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి మూడు జిల్లాలలో కాంగ్రెస్ బలంగా ఉంది. పార్టీ అభ్యర్థిగా ఉన్న తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోటే విజయం సాధిస్తానన్న ధీమాలో ఉన్నా అది సాధ్యపడలేదు. నల్లగొండ నియోజకవర్గంలో ఒక్క యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ చేసిన మోసంతోనే రెండో ప్రాధాన్యత ఓట్లు తో మల్లన్న విజయాన్ని వెతుక్కున్నారు.ఓ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్‌ను కాంగ్రెస్ అభ్యర్థి నమ్మడంతోనే మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవాల్సిన తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి మధ్య జరిగిన పోరులో రెండవ ప్రాధాన్యత ఓటుతో కాంగ్రెస్ గట్టెక్కింది.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన చేతుల చిన్నకొండ, భార్య బుచ్చమ్మ దంపతులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామానికి చెందిన చిన్న కొండ(49) గత 20 సంవత్సరాల నుండి వెన్నుముక (నాడీ వ్యవస్థ) దెబ్బ తినడం వలన ఏ పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడు. భార్య బుచ్చమ్మకు పెద్దప్రేగు ఇన్ఫెక్షన్ రావడంతో ఆపరేషన్ చేశారు. దీంతో ఆమె కూడా ఏ పని చేయలేని పరిస్థితిలో ఉంది. ఇద్దరు మంచానికి పరిమితం కావడంతో ఆర్థిక సమస్యలు తలెత్తాయి. వైద్యానికి సంబంధించిన మందులు కూడా తెచ్చుకోలేని పరిస్థితి దాపురించింది. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం వికలాంగుల పెన్షనన్న వచ్చేలా ఆ కుటుంబానికి చూడాలి అని ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వేడుకుంటున్నారు.



ఎస్‌టీయూ 77వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎస్‌టీయూ సంఘం మాత్రమేనని ఆ సంఘం చిలుకూరు మండల అధ్యక్షులు యలగొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్‌టీయూ77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలుకూరు బస్టాండ్ సెంటర్లో ఎస్‌టీయూ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పరితపించేది ఎస్‌టీయూ సంఘం మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు రిటైర్ లెక్చరర్ పుట్టపాక అంజయ్య, ఉపాధ్యాయులు సుర గాని లింగయ్య కొండా వెంకయ్య ఎస్. కె కన్నం సాహెబ్ గుండు ఆదినారాయణ కొండా ధనమూర్తి కొండా వీరబాబు కొండ రామాంజనేయులు ఆర్ వెంకటేశ్వర్లు వి శ్రీనివాసులు పొందూరి శివరాం ప్రసాద్ బలుసు పాటి శ్రీను ముదిగొండ సురేష్ మండవ అచ్చయ్య ఎస్ కే సొందు ఎస్. కె మౌలానా ఎస్ కే జానీ పాష తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి



కేంద్రంలో ఎన్డీఏ కూటమి గెలుపుతో వరుసగా మూడవసారి బీజేపీ సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావడం పట్ల తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు, లోక సభ 8 ఎంపీలు బీజేపీ గెలవడం, రాబోయే రోజుల్లో 88 అసెంబ్లీ స్థానాలు గెలిచి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని 2వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిరబోయిన హనుమంతు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన యాదగిరి,కొండ సోమయ్య,మూల వెంకటరెడ్డి,మేకల శ్రీనివాస్ రెడ్డి,మూల వెంకన్న,కొమ్ము నవీన్ యాదవ్,సురేష్ రెడ్డి, అంకిరెడ్డి, నాగలక్ష్మి, చంద్రకళ, బోడ మల్లయ్య శ్రీకాంత్, శ్యామల, పరైపాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఏడీ శైలజ, సెక్టోరియల్ ఆఫీసర్ వై రాంబాబులు అన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీ బాలుర పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఉదయశ్రీ, రేణుక, ఆంధ్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట

స్థానిక జాజిరెడ్డి గూడెం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక 13వ వార్డులోని గాంధీనగర్‌లో గల పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు దుబ్బాక నర్సింహారెడ్డి, విద్యాసాగర్, సోమయ్య, మహ్మద్ అలీ, రమాదేవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం,యుగేందర్ రెడ్డి, దొనకొండ యాదయ్య, వేణు, జె.రవి, హరికృష్ణ, యాదగిరి, వజ్జే శేఖర్, మల్లేష్ యాదవ్, సునీత రెడ్డి, శ్రీలత, కవిత, సంధ్యారాణి, నాగదేవత, నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నీట్ పరీక్ష 2024 ఫలితాలు, నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున, నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సంఘం కార్యా లయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్‌టీఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టీఏ పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్షాకేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడి ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తంచేశారు.దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితంతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్షల నిర్వహణ, ఎన్టీఏ వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు, అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తి స్థాయిలో సమగ్రవిచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్టెల లింగస్వామి,భిక్షపతి, కార్తీక్, రాము, పాల్గొన్నారు.

మందుల సామేలుపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్



తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌పై సోషల్ మీడియాలో ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక భారీ మెజారిటీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా తుంగతుర్తి నియోజకవర్గంలో గతం కంటే అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారిపై ప్రజలకు పెరుగుతున్న ప్రేమ ఆతరాభిమానాలను చూసి ఓర్వలేని వారు దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. జాజిరెడ్డిగూడెం, వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తు న్నారనేది అవాస్తవమని, అక్కడనుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంటు, ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకు వెళుతుండడం వాస్తవమని, అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పై వారి ఇష్టం వచ్చిన రీతిలో అసత్య ప్రచారాలు మనకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

నల్లగొండ జిల్లాలో 390 శాతం అధిక వర్షపాతం నమోదు

- 23.1 మిల్లీమీటర్లకు గాను 113.2 మిల్లీమీటర్ల వర్షపాత నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జూన్ 1 నుండి నేటి వరకు 390 శాతం అధిక వర్షపాతం నమోదయింది. ఇప్పటివరకు 23.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 113.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇక శనివారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 115.8 మీ.మీ వర్షపాతం నమోదయింది. అడవిదేవులపల్లి 26.2 మీ.మీ, దామెరచెర్ల 24.9, పిఎ పల్లి 19.6, గుర్రంపోడ్ 17.1, త్రిపురారం 10.7, నిడ్మనూరు 6.3, కనగల్ 4.2, నల్గొండ 2.3, చందంపేట 1.6, అనుముల 1.0, మిర్యాలగూడ 0.6, కట్టంగూర్ 0.5, పెద్దవూర 0.5, వేములపల్లి 0.3, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

నవతెలంగాణ
సూర్యాపేట
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలం పరిధిలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు ఎస్ కే జానిమియా, వీరారెడ్డి లను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సీఐ సంధ్యాల సైదులు, మాశెట్టి శ్రీహరి, సంధ్యాల బక్కయ్య, బట్టిపల్లి శ్రీహరి, సలిగంటి నాగయ్య, జక్కి నర్సయ్య, శంకర్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి



విద్యుద్ఘాతంతో ఓ ఎద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రాజానాయక తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజా నాయక్ తండాకు చెందిన మాలోతు చందూలాల్ అనే రైతు తన పశువులను మేపుతున్న సమయంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లకు తగిలి ప్రమాదవశాత్తు ఎద్దు మృతి చెందిందని గ్రామ ప్రజలు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతును ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- 7,734 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ నేపథ్యంలో ఆదివారం స్థానిక ప్రతిభా జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. కేంద్రాల్లో బయోమెట్రిక్, అభ్యర్థుల హాజరుశాతం అలాగే పరీక్షల నిర్వహణ తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పరీక్షా కేంద్రాల్లో ఎక్కడ కూడా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. జిల్లాలో 9,725 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా పరీక్షలకు 7,734 మంది హాజరు కాగా 1991 మంది గైర్హాజరు అయ్యారని పేర్కొన్నారు. అలాగే 79.53 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. అంధులకు ప్రత్యేక గదులు, అలాగే వికలాంగులకు కింద ఫ్లోర్‌లలో సదుపాయం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో పరీక్షల నేపథ్యంలో ఉదయం సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి అలాగే తిరుమలగిరి నుండి ఆర్‌టిసి బస్సుల సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. అదేవిదంగా ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడెం అలాగే జనగాం నుండి కూడా సూర్యాపేటకు అభ్యర్థులు చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ లో స్ట్రాంగ్ రూమ్ నుండి రూట్ల వారీగా ప్రశ్నపాత్రల పంపిణీ ప్రక్రియను అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, ఏ.ఎస్పీ నాగేశ్వర రావుతో కలసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డిప్యూటీ సి.ఈ. ఓ శిరీష, రీజినల్ కో ఆర్డినేటర్ డా. వి. వెంకటేశులు, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు , అబ్జర్వర్లు , పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ ప్రియాంక

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని ఏవిఎం ఉన్నత పాఠశాల, సిద్ధార్థ హైస్కూల్ అలాగే స్పందన డిగ్రీ అండ్ పిజి కళాశాలను అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేటలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రాల్లో బయోమెట్రిక్, హాజరు శాతం, గైరుహాజరు వివరాలు అలాగే మెడికల్ స్టాల్స్‌ను, అభ్యర్థుల పరీక్షా నిర్వహణ తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ శిరీష, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు, అబ్జర్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

నవతెలంగాణ హుజూర్ నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ట్రాన్స్‌కో ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అధికారులతో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు ఇప్పటికే విడుదలైన నిధులతో జరుగుతున్న పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో చేయాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా సిబ్బంది కొరత ఉన్నట్లయితే తాత్కాలిక పద్ధతిపై సిబ్బందిని నియమిస్తామన్నారు. అలాగే మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అధికారులు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని, వారు అడిగే పలు విషయాలపై ఓపికతో వివరణ ఇవ్వాలని, ప్రోటోకాల్‌ను పాటించాలని తెలిపారు. అనంతరం పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద ఉన్న మోడల్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



'జయ' విద్యార్థుల విజయభేరి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతిష్టాత్మక ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షల్లో జయ జూనియర్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనపరిచి విజయభేరీ మోగించారు. ఆలిండియా ర్యాంకులతో 14 మంది విద్యార్థులు ఐఐటి సీట్లు సాధించగలరని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. విద్యార్థుల ఆలిండియా ర్యాంకులు.. కె.వెంకటేష్ 293వ ర్యాంకు, బి.హర్షిత 1070వ ర్యాంకు, జి.గోపి 1148వ ర్యాంకు, జి.చందన 1864వ ర్యాంకు, జి.సింధు 2717వ ర్యాంకు, యం. అక్షయ 2840వ ర్యాంకు, కె.సిద్ధార్థన్ 3067వ ర్యాంకు, పి.గౌతమ్ 3271వ ర్యాంకు, యం. హద్మిన్ని 4047వ ర్యాంకు, వి.మహేష్ 5153వ ర్యాంకు, జి.అక్షయ 5421వ ర్యాంకు, జి.శశికుమార్ 5648వ ర్యాంకు, పి.కౌశిక్ 7092వ ర్యాంకులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.



బొడ్రాయి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వెలిశాల గ్రామంలో ఆదివారం జరిగిన బొడ్రాయి పండుగ వార్షికోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు జరుపుకోవడం మూలంగా ప్రజలు గ్రామదేవతలను పూజించడం వల్ల సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సంవత్సరం వర్షాలు కురిసి చెరువులు కుంటల నిండి రైతన్నలు పంటలు వేసి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, పేరాల విరేశ్. తిరుమణి యాదగిరి రాములు నాయక్ వై నవీన్, కిస్ట నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని విద్య

- ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శివయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచినపెల్లిలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెదనేమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు 97శాతం ఉత్తీర్ణులైనారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో విశాలమైన మైదానంలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్స్‌లు మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ పెంచాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని, ఉపాధ్యాయులను కోరారు. ఆదివారం స్థానిక టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ .సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ ప్రకారం ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా బదిలీలు పదోన్నతులు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచాలని, కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగేంతవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని తెలిపారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్స్ ,గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. మన ఊరు -మనబడి పథకంలో భాగంగా పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ,మధ్యాహ్న పథకంలో భాగంగా కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సరెండర్ బిల్స్, మెడికల్ బిల్స్, జీపిఎఫ్ రుణాలను వెంటనే ఆర్థిక శాఖ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే .యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కె అరుణ భారతి జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి, బీ పాపిరెడ్డి, ఎం నాగేశ్వరరావు, బి రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ సాంబయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు సిహెచ్ రమేష్, వివో టి టి కన్వీనర్ డి లాలు, అకాడమిక్ కన్వీనర్ ఆర్ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాస్ చారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు సిహెచ్ సోమయ్య, బి పిచ్చయ్య, బి మోతిలాల్, ఆర్ సీనయ్య, ఎన్ శ్రీనివాస్, వై కృష్ణయ్య, వై సైదిరెడ్డి, బి కరుణాకర్ రెడ్డి, ఎం ఆంజనేయులు, ఏ సీనయ్య, డి బాలాజీ, ఎం రవీందర్ ఎం మాధవి, డి నరేందర్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



- బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయడం హర్షణీయం
- ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రమోషన్లలో నష్టపోతున్న సీనియర్ బీఈడీ, ఎస్జీటీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టీయూ భవన్లో జరిగిన ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవంలో వారు మాట్లాడారు. బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ను ప్రభుత్వం విడుదల చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. 20 సంవత్సరాలు సర్వీస్ పైబడిన సీనియర్ ఎస్జీటిలు అందరినీ స్కూల్ అసిస్టెంట్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులను ఈ ప్రమోషన్ల షెడ్యూల్లోనే భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఎలను ప్రకటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రూప్లానాయక్, వివిధ మండలాల బాధ్యులు బి రామచంద్ర రెడ్డి, వి చంద్రశేఖర్, శ్రీనివాస చారి, ఎస్.కె అంజూర్ భాష, వీరేంద్ర వర్మ, ఎస్ బిక్షం, సురగాని లింగయ్య, పాలూరి అంజయ్య సురేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పుల్లయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్



పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఇందిరాల పుల్లయ్య మృతి పార్టీకి తీరని లోటుఅని పలువురు నాయకుల అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానికంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నిర్వహించిన రైతు, వ్యవసాయ, కార్మికులు, హమాలీల పోరాటాలలో పాల్గొని అనేక విజయాలు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, మాజీ కౌన్సిలర్ టి.యోన ,సి.హెచ్ వీరమల్లు, మురళి, పాశం వెంకటనారాయణ, లక్ష్మి, ఇందిరాల నరసయ్య, ఐ. శ్రీను, రేపాకుల వెంకన్న మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులో ప్రయాణిస్తే బహుమతులు

- డిపో మేనేజర్ శ్రీహర్ష

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈ నెల 10వ తేదీ నుండి కోదాడ డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు బహుమతులు గెలుచుకోవచ్చని డిపో మేనేజర్ శ్రీహర్ష ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. టికెట్టు వెనుక తమ అడ్రస్,సెల్ నెంబర్ వ్రాసి బస్సు దిగేటప్పుడు బస్సులోని గిఫ్ట్ బాక్స్‌లో వెయ్యాలని తెలిపారు. ప్రతినెల లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలకు కనకదుర్గ టెక్స్ టైల్స్, కోదాడ వారి సౌజన్యంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అక్షర యోధుడు రామోజీరావు

- సంతాపం తెలిపిన జర్నలిస్టులు

నవ తెలంగాణ-సూర్యాపేట

ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణం పత్రికా రంగానికి తీరని లోటని వివిధ హోదాల్లో పని చేస్తున్న సూర్యాపేట జర్నలిస్టులు అన్నారు. ఆయన మృతి పట్ల ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా రామోజీరావు గుర్తింపు పొందారని అన్నారు. ఆయన ఏర్పాటు చేసిన అనేక సంస్థల్లో ఎంతో మందికి ఉపాధి కల్పించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనవని, అందుకే జర్నలిజం దిక్సూచి రామోజీరావు అని కొనియాడారు. పత్రికా రంగాల్లో రామోజీరావు ఒక లెజెండ్‌గా నిలిచిపోయారనీ గుర్తు చేశారు. అనంతరం రామోజీరావు ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. సంతాపం ప్రకటించిన వారిలో వజ్జే వీరయ్య యాదవ్, గుండా శ్రీనివాస్‌గుప్తా, చల్లా చంద్రశేఖర్, బంటు కృష్ణ, బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్, రాపర్తి మహేష్, కందుకూరి యాదగిరి, బత్తుల మారయ్య, బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, గుణగంటి సురేష్, నజీర్, వెంకటయ్య, గట్టు అశోక్, శ్రీనివాస్, నాగేందర్, బ్రహ్మ చారి, సైదులు, శంకర్, శ్రవణ్, రామాచారి, బాచి సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు బొమ్మిడి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 32 ఏండ్ల తర్వాత మొదటిసారి కలిసిన బాల్యమిత్రులు

నవతెలంగాణ-చివ్వెంల

50 ఏండ్ల వయసులో చిన్ననాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ.. వింత అనుభూతుల మధ్య అందరూ ఒక చోట చేరి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చివ్వెంల మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహించారు. 1991-92లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 36 సంవత్సరాల తర్వాత మొదటిసారి కలిశారు. సుమారు 45 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఆప్యాయంగా పలకరించుకుంటూ.. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయం చేసుకొని సరదాగా గడిపారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం అందరు కలిసి తమ జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు. గురువులతో జ్ఞాపికలు అందుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సోమయ్య, వెంకటయ్య, ఇమామ్, శ్రీను, వెంకన్న, వెంకటనర్సయ్య, పూర్వ విద్యార్థులు భాస్కర్, దేవేందర్, వీరయ్య, యల్లయ్య, వాసు, మోహన శర్మ, రవి, అనిల్, రాములు, శిరీష, అంజమ్మ, వరలక్ష్మి, శ్రీలత, విజయ, సులోచన పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగదు

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజక వర్గంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న శాసనసభ్యులు మందుల సామెల్‌కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 10 సంవత్సరాల వ్యవధిలో చేసిన అవినీతి ఇసుక దందాలను ఎండగడుతూ ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలవడమే కాకుండా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తనకంటే ఎక్కువ మెజార్టీ తీసుకువచ్చి అధిష్టానం ఆశీస్సులు పొందుతున్న రైతుల పక్షపాతి మందుల సామేల్ కు వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేయడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి పవర్ ప్లాంట్ కు ఇసుకను తీసుకెళ్తున్నారని, అది తెలియని కొంతమంది వ్యక్తులు వారి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుండి వారంలో ఐదు రోజులు నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునీ ప్రజాపాలన అందిస్తున్నటువంటి పేద ప్రజల వ్యక్తి మన ఎమ్మెల్యే అని అన్నారు.ఇప్పటికైనా ఆరోపణలు మానుకొని ప్రజలకు నిజాలు చెప్తే బాగుంటుందని అప్పుడే ప్రజలు మిమ్మల్ని,మీ పార్టీని విశ్వసిస్తారని,లేనియెడల అబద్ధాలతో పబ్బం గడిపే మీకు ప్రజాస్వామ్య బద్దంగా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, బొంకురి నాగయ్య, వేణు, అరుణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తాం

- కలెక్టర్ హనుమంతు జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతు కే జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, రేపు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు, ఫిర్యాదులను అందించవచ్చునని తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలు వాలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఆటపాటలతో సందడిచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీఎస్.రెడ్డి, వనం అంజయ్య, భీమిడి మోహన్‌రెడ్డి, ఎమ్‌డి.అబ్దుల్‌బారి, కానుగుల వెంకటయ్య నవనీతరావు, విద్యార్థులు కేతరాజు గోపాల్, పోలోజు అనిల్, సిలివేరు ముత్యాలు, అంతటి బాలరాజుగౌడ్, కొయ్యడ శేఖర్‌గౌడ్, జంగంగౌడ్, కొంపల్లి బ్రహ్మయ్య, గ్యార కృష్ణ, ఫకీర్, గణేశ్, బాలమణి, విజయలక్ష్మీ, జానకి, పద్మ, రజియా, వసంత, జయమ్మ శారద పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అర్బన్‌కాలనీ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం ఆ పార్టీ భువనగిరి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ సందర్శించి అనంతరం వారు మాట్లాడారు.మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు అయిన అర్బన్‌కాలనీ సమస్యలకు నిలయంగా మారి కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాలకులు మారుతున్నా అర్బన్ కాలనీవాసుల జీవితాలు మారడం లేదన్నారు.కాలనీకి డ్రయినేజీ సౌకర్యం లేక, మంచినీటి సౌకర్యం లేక రోజువారి కార్యక్రమాల కోసం వాడుకునే నీటిని రోడ్లమీద వదలడం వల్ల నీరంతా ఒకే చోట చేరి మురికి కుంటలాగా మారి దోమలు అధికమై రాత్రి సమయంలో దోమలతో కాలనీ మొత్తం గడపాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ నుండి అర్బన్‌కాలనీకి వెళ్లే అండర్‌గ్రౌండ్ రోడ్డు గతంలో ఎన్నికల సమయంలో మరమ్మత్తులు చేసినట్టుగా చేసి ఇప్పటివరకు దాన్ని పూర్తి చేసిన పరిస్థితి లేదన్నారు.రాత్రి సమయాలలో మహిళలు నిత్యావసరాల వస్తువుల కోసం రోడ్డు దాటి భువనగిరి కేంద్రానికి వచ్చే పరిస్థితి లేదన్నారు.రాత్రి సమయంలో ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే రైల్వే గేట్ ఉండడం తొందరగా హాస్పటల్ కు చేరుకోలేక చికిత్స అందక అనేకమంది ప్రాణాలు పోయిన పరిస్థితి ఉందని తెలిపారు.గతంలో కాలనీ నిర్మాణం చేస్తున్న క్రమంలో ఏర్పాటు చేసిన వాటర్‌ట్యాంక్‌ను నామమాత్రపు మరమ్మతులు చేసి కాలనీలో జనాభా పెరిగిన ఇప్పటివరకు నూతనంగా జనాభాకు అనుగుణంగా వాటర్‌ట్యాంకును ఏర్పాటు చేసిన పరిస్థితి లేదన్నారు.డ్రయినేజీ ఏర్పాటుచేసిన నైపుణ్యం కలిగిన ఇంజనీరు సలహా లేకపోవడం వల్ల వర్షాలు వస్తే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచి చిన్నపాటి చెరువులాగా అర్బన్‌కాలనీ అంతా మారే పరిస్థితి వస్తుందని తెలిపారు.సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు.అర్బన్ కాలనీ సమస్యలు కలెక్టర్, మున్సిపల్ అధికారులు గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని,లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, మాతయ్య, ఓవల్ దాస్ అంజయ్య అర్బన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



వైష్ణవి వెంచర్‌లో ప్లాట్ కొనుగోలుతో రెట్టింపు ఆదాయం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

అయోధ్య, అవని, వైష్ణవి వెంచర్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే కొనుగోలుదారులకు, అతి తక్కువ సమయంలోనే రెట్టింపు ఆదాయం లభిస్తుందని కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, పి.జనార్ధన్‌రెడ్డి కూతురు, ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి పి.విజయరెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం కేసీఆర్‌కాలనీ సమీపంలో అయోధ్య, అవని, వైష్ణవి వెంచర్‌ను ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోధ్య, అవని ,వైష్ణవి వెంచర్ లో, ప్లాట్ కొనుగోలుదారులకు నమ్మకమైన సంస్థ అని, ప్లాటు కొనుగోలుతో కలిసి వస్తుందన్నారు.అయోధ్య, అవని, వైష్ణవి వెంచర్ డైరెక్టర్ సారా కరుణాకర్‌డ్ మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాదు సిటీకే అత్యంత సమీపంలో ఉన ఆలేరు పట్టణంలో, హైదరాబాదు, వరంగల్ హైవేకి ఆనుకొని ఉన్నటువంటి ఈ వెంచర్ చాలా అద్భుతమైనదని పేర్కొన్నారు.డీటీసీపీ లేఔట్, ఇతర ప్రభుత్వ అనుమతులతో, పర్మిషన్ తీసుకుని వెంచర్‌ను ఏర్పాటు చేశామన్నారు.ఫ్యూచర్‌లో నాకు తెలిసి హైదరాబాద్-వరంగల్ రూట్ అనేది చాలా గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఫ్యూచర్లో ఇది వితిన్ వన్, టూ ఇయర్స్‌లో ప్లాట్ కొనుగోలుదారులకు రెండు ,మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని చెప్పారు.మన దేశానికి రెండో క్యాపిటల్ సిటీగా హైదరాబాదును చేసేందుకు కేంద్రం యోచిస్తుందన్నారు. వరంగల్ మన స్టేట్ క్యాపిటల్ అనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మీ పెట్టుబడికి ఇది మంచి ప్లేస్ అని నేను ఆశిస్తున్నాను అని చెప్పారు. కొనుగోలుదారులు మీరందరూ ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోండని, ఇక్కడ పెట్టిన పెట్టుబడి మీకు 1 ఇయర్ లో మీకు రెండు మూడు రేట్లు అవుతది నేను ఆ గ్యారెంటీ ఇస్తానన్నారు.డైరెక్టర్ సరిత మాట్లాడుతూ ముఖ్యంగా చెప్పాలంటే అందరూ బాగుపడాలని ఉద్దేశంతోనే వైష్ణవి వెంచర్ పేరుతో బిజినెస్ ప్రారంభించామాని,నేనే కాకుండా , నాతో ఉండే వాళ్ళు బాగుండాలని కోరుకుంటామని, మన మొక్కరం బాగుపడితే కాదు, మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా బాగుపడాలని తెలియజేస్తూఈ కార్యక్రమానికి విచ్చేసిన మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బీబీనగరం లక్ష్మణ్, వోడుగుల స్వైలాబ్‌గౌడ్, బత్తిని సతీష్‌గౌడ్, మార్గుల వెంకటేష్‌గౌడ్, కైరంకొండ వినోద్‌కుమార్, రవి, మార్కెటింగ్ మేనేజర్లు, ఏజెంట్లు కస్టమర్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వచ్చే ఏడాదిలోగా కల్యాణమండపం షెడ్డును ఏర్పాటు చేయిస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజాపేట

వచ్చే ఏడాది శ్రీ స్వామివారి కల్యాణోత్సవం కల్యాణమండపం షెడ్డును ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఆదివారం రాజాపేటలో నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారి మార్త జగదీశ్వర్ నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గ్రామస్తుల అభిప్రాయం మేరకు కల్యాణమండపంషెడ్డును ఏర్పాటు చేయాలని బీర్ల ఐలయ్యను కోరారు. ఈ సందర్భంగా ఐలయ్య స్పందిస్తూ సొంత నిధులతోనైనా, ,ప్రభుత్వానిధులతోనైనా తప్పకుండా ఏడాదిలోగా షెడ్డును ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా సర్వోత్తమ్‌రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ-రాజపేట

నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ రాజపేట అధ్యక్షులుగా పాముకుంట గ్రామానికి చెందిన ఎడ్ల సర్వోత్తమ్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు.ఇప్పటివరకు అధ్యక్షులుగా కొనసాగిన అంకతి భాస్కర్, ఇతర సభ్యులు నూతనంగా ఎన్నికైన సర్వోత్తమ్‌రెడ్డిని అభినందించారు. అందరి సహకారంతో నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలుపుతూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల రమేష్ సర్వోత్తమ్‌రెడ్డిని అభినందించారు.

ఘనంగా ఎస్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణకేంద్రంలోని ఎస్‌టీయూ భవనంలో ఆదివారం ఆ సంఘం 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేశ్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దేవులపల్లి గణేశం, రాష్ట్ర నాయకులు ఐ.శ్రీనివాస్, బి.జంగయ్య, చంద్రమౌళి, మట్టయ్య, చిట్టంపల్లి నర్సింహా, నర్సిరెడ్డి, దానయ్య పాల్గొన్నారు.



ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని మహిమాన్విత అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకాల్యాన మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయంగా, ఘనంగా, శాస్త్ర ప్రకారం భక్తుల జయ జయధ్వానాల మధ్య జరిగింది. నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వసారి ఈ కార్యాన్ని అద్భుతంగా చేపట్టారు. తీగుళ్ల రామమూర్తి శర్మ వైదిక నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టగా ఆలయ వంశపారంపర్య అర్చకులు మహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంతు రామేశ్వర్ దాస్ వైష్ణవ్, మహంతు గౌరవ దాస్ వైష్ణవ్, రాజపేట ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు చేపట్టారు.నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజాపేటకు చెందిన కాసోజు శ్రవణ్ రాధ దంపతుల కూతురు చిన్నారి సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పాల్గొన్న భక్తులు చిన్నారి సంస్కృతిని అభినందించారు.అర్చకులు ఆశీర్వదించారు. దాతలను పలువురు, ప్రముఖులను ఈ సందర్భంగా నిర్వాహకులు సత్కరించారు.



తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల సంబురాలు

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలో తీన్మార్ మల్లన్న అలియాస్ నవీన్‌కుమార్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలవడంతో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజకవర్గ,మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీబాయికి నివాళులర్పించిన క్యామ మల్లేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ కేంద్రమంత్రి,గవర్నర్ పుంజాల శివశంకర్, సతీమణి లక్ష్మీబాయి ఇటీవల మరణించగా బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు కాంటెస్ట్ అభ్యర్థి క్యామ మల్లేశం, దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రారావు ఉన్నారు.



నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో భువనగిరి న్యాయవాది సిహెచ్ సిద్ధిరాములు తండ్రి మైసయ్య మృతదేహానికి ఆలిండియా లాయర్స్(ఐలూ) జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ముద్దసాని చంద్రశేఖర్‌రెడ్డి, దుర్గేశ్వర్, పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో మిఠాయిల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్


భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో, ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ పట్టణంలో మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రామకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణురాలైన చట్లపల్లి అమూల్యను సత్కరించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రానికి చెందిన సిద్దు సునీతల కూతురు అయిన చట్లపల్లి అమూల్య ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణురాలు కావడంతో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు.నాలుగేండ్ల కింద ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో ఎంపికైన చాట్లపల్లి అమూల్యను బీర్ల ఐలయ్య అప్పట్లో అభినందించి నగదు బహుమతి అందజేశారు.బీర్ల ఐలయ్య ఇచ్చిన స్ఫూర్తితో ఉత్తమ ర్యాంకుతో ప్రభుత్వ కాలేజీలో చదివి ఉత్తీర్ణురాలైన చాట్లపల్లి అమూల్యను తిరిగి బీర్ల ఐలయ్య శాల్వాతో సత్కరించి ప్రశంసించారు. ఈయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్, అంకతి బాలయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు ఇంజ నరేష్ కుమార్, బొద్దుల నగేష్, ఆడెపు శ్రీశైలం తదితరులు ఉన్నారు.



21 వ, సారి అన్నదాత పాల చైర్మెన్‌గా ఎన్నికైన ఆర్కాల గాల్‌రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని మదర్‌డెయిరీ పరిధిలోని అన్నదాత పాలసొసైటీ చైర్మెన్‌గా ఆదివారం 21వసారి ఆర్కాల గాల్‌రెడ్డి ఎన్నికయ్యారు.నూతన డైరెక్టర్లుగా ధర్మ యాదగిరిరెడ్డి, దొడ్డి కృష్ణఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు వారిని అభినందించి సత్కరించారు.

ఆన్‌లైన్‌లో లబ్దిదారుల వివరాలు

- ఫోన్ ద్వారా సర్వే చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు
- గడువు పెంచిన అధికారులు
- జూన్ 21 వరకు సర్వే గడువు
- భువనగిరి ప్రాజెక్ట్‌లో సర్వేను పరిశీలిస్తున్న జిల్లా సంక్షేమ అధికారిణి

నవతెలంగాణ-భువనగిరి

మహిళా, శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ పథకాల అమల్లో భాగంగా ప్రతి ఏటా కుటుంబాల వివరాలను సేకరిస్తుంటారు. జూన్ మొదటి వారంలో సర్వే పూర్తి కావాల్సి ఉండగా అంగన్‌వాడీ టీచర్లు ఎన్నికల విధులలో పాల్గొడడంతో మరో రెండు వారాల గడువు పెంచారు. అంగన్వాడీ టీచర్లు ఇంటింటికీ తిరిగి ఐదేళ్లలోపు ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతల వివరాలతో పాటు, ఆయా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రిజిస్టర్‌లో నమోదు చేసేవారు. ఇదివరకు ఈ ప్రక్రియ మ్యాన్యువల్ విధానంలో కొనసాగేది. దీని వల్ల ఉన్నతాధికారులకు గ్రామాలు, ప్రాజెక్టు, జిల్లాల వారీగా వివరాలు, పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు, గర్భిణులు, బాలింతల వివరాలు తెలుసుకోవాలంటే ఇబ్బందికరంగా ఉండేది. దీంతో పాటు పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ (ఎన్‌హెచ్‌టీఎస్) అనే యాఫ్‌ను రూపొందించారు. అంగన్వాడీ టీచర్లు ఇల్లిల్లూ తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను ఈ యాప్లో నమోదు చేస్తున్నారు. దీంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు జిల్లాలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు, గ్రామాల వారీగా వివరాలను క్షణాల్లోనే తెలుసుకోవచ్చు. ఎవరైనా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లయితే వారి వివరాలను సైతం ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలు కలుగుతుంది.

వివరాల నమోదులో అంగన్‌వాడీ టీచర్లు

ఎన్‌హెచ్‌టీఎస్ యాప్లో కుటుంబాల వివరాలు నమోదు చేసే ప్రక్రియ మార్చిలోనే ప్రారంభమైంది. మధ్యలో లోక్సభ ఎన్నికలు రావడం, అంగన్వాడీ టీచర్లకు బీఎల్వో బాధ్యతలు ఉండడంతో కొంతఅంతరాయం కలిగింది.ప్రస్తుతం ఎన్నికలు పూర్తికావడంతో అంగన్వాడీ టీచర్లు మళ్లీ వివరాల సేకరణ, నమోదులో నిమగ్నమయ్యారు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలోని అన్ని ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల పేర్లు, వయసు, కులం, మొబైల్, ఆధార్ నెంబర్లు సేకరించి ఎన్‌హెచ్‌టీఎస్ యాప్లో నమోదు చేస్తున్నారు. జిల్లాల్లోని 4 ఐసీడీఎస్ ప్రాజెక్ట పరిధిలో 901 అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో కుటుంబాల సర్వే ప్రక్రియ కొనసాగుతోంది.

పిల్లల్లో పోషకాహారలోపంపై అలర్ట్

సర్వేలో భాగంగా అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటికి వెళ్లి చిన్న పిల్లల పేర్లు, వయసు, బరువు వివరాలను సైతం సేకరించి యాప్లో నమోదు చేయనున్నారు. సర్వే మొత్తం పూర్తయ్యాక ఎవరైనా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడినా, వయసుకు తగ్గ బరువు లేకపోయినా యాప్ అలర్ట్ చేస్తుంది. దీంతో సంబంధిత పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ప్రత్యేకంగా పోషకాహారాన్ని అందించి వయసుకు తగ్గ బరువు ఉండేలా చూసే అవకాశం కలుగుతుంది.



సెల్‌ఫోన్‌కు మేసేజ్‌లు

ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల ద్వారాచిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని అందిస్తోంది. భోజనంతో పాటు, గుడ్లు, బాలామృతం వంటివి అందిస్తుండగా పలు చోట్ల అవి పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో పిల్లలు, గర్భిణులు, బాలింతల పేర్లు యాప్‌లో నమోదు చేయడం వల్ల ఎవరైనా అంగన్వాడీ సెంటర్కు వెళ్లకపోతే వారు ఆబ్సెంట్ అయినట్లు సంబంధిత కుటుంబసభ్యుల సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. ఈ విధానం వల్ల అవకతవకలు జరిగే చాన్స్ ఉండదు.జిల్లాల్లో జరుగుతున్న కుటుంభ సర్వే వివరాలు అంగన్వాడి కేంద్రాల పరిధిలో జరుగుతున్న (యెన్ ఎచ్ టీ ఏస్) యాప్‌లలో ఆన్లైన్ లో నమోదు చేయాల్సిన కుటుంబాలు 1,93,540 ఇప్పటి వరకు ఆన్లైన్‌లో నమోదు చేయబడిన కుటుంబాల 1,52,963 సర్వే కొనసాగుతోంది.

చర్యలు తీసుకుంటున్నాం

కేవీ, కృష్ణవేణి, జిల్లా సంక్షేమ అధికారిణి

జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కుర్, రామన్నపేట ప్రాజెక్టల 901 అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా అన్ని చోట్లన్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం సర్వే కొనసాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల కారణంగా సర్వేకు కొంత అంతరాయం కలిగింది. ప్రస్తుతం ఎలక్షన్ ముగిసినందున అన్ని అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలో సర్వేను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వ్యవసాయ మోటర్ ను మరమ్మతులు చేస్తూ విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బెండల్‌పహాడ్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై నర్రా అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారంమధ్యాహ్నం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి(58) తన కౌలుకు తీసుకున్న భూమిలో మోటార్‌ను రిపేర్ చేసి అట్టి మోటార్‌కు కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను బందు చేయుచుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు యానాల జాన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-దేవరకొండ

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులుగా మాధవరం శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఉజ్జిని కిషన్ రావు, ఎత్తం మధుసూదన్ రావు తెలిపారు. ఆదివారం మండలంలోని కొండ భీమనపల్లి సమీపంలోని దొంతినేని సంపతమ్మ కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఎన్నికైనట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నాగవరం మహేష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా దొంతినేని జానకి రామారావు, దొంతినేని భగవంతురావు, ఉజ్జిని నరేందర్ రావు, కోశాధికారిగా ఏఎస్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ లు మరు నరసింహారావు, దొంతినేని యాదగిరిరావు, పులిగిల్ల వెంకట రమణారావు, ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 8 మంది కమిటీ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు, సమావేశంలో గౌరవ అధ్యక్షులు పొనుగోటి జనార్దన్ రావు, వేనెపల్లి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు మునగాల వెంకటేశ్వరరావు, మాజీ కార్యదర్శి పులిగిల్ల గోవర్ధన్ రావు ,వెన్నమనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-దేవరకొండ

ఫొటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొండలరావు డిగ్రీ కళాశాలలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మేదరి భాస్కర్ టీం విన్నర్స్‌గా, రన్నర్స్‌గా కర్నాటి నరేష్, సందీప్ టీం గెలుపొందినారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల పంపిణీ చేశారు. దేవరకొండలో సరైన క్రీడాస్థలం లేక క్రీడాకారులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేదరి భాస్కర్, ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి సలీం, కోశాధికారి అల్లరి నరేష్, బాలరాజు, శివ, భాస్కర్, సంజీవ, జయ రాములు, ఏక్బాల్, రాము, జగదీశ్వర్, పౌల్ రాజ్ ,గోపాల్, హరిబాబు, సాయి, రాజు, చిన్న, రమేష్, నాగరాజు, కళ్యాణ్, మహేష్ ప్రసాద్, మల్లేష్, ఫొటోగ్రాఫర్స్, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇక బదిలీలు....!

- ప్రభుత్వ శాఖల్లో సిద్ధమవుతున్న జాబితా
- రెవెన్యూ ఉద్యోగుల్లో టెన్షన్...?
- పోస్టింగ్ కొరకు పైరవీలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులబదిలీకి రంగం సిద్ధమవు తోంది.అసెంబ్లీ, లోక్‌సభ, నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలు పూర్తి కావడంతో ఎన్నికల కోడ్ ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీలకు గ్రీన్‌సిగ్నలిచ్చే అవకాశాలు న్నాయి.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4వ తేదీన వెలువడినప్పటికీ ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికలకోడ్ అమలులో ఉంది.ఆ తర్వాత ఒక్కో శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలుకానుంది. జిల్లాలో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు స్థానచలనం కలగనున్నట్లు ఉద్యోగ వర్గాలు అంటున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 60 నుంచి 100 మంది వరకు బదిలీ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని తెలుస్తోంది.

ఒకే చోట ఉద్యోగులు....

పూర్తిస్థాయిలో బదిలీలు లేక కొన్ని సంవత్సరాల నుండి నల్లగొండ జిల్లాలో ఒకే చోట ఉద్యోగాలు చేస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు.సొంత జిల్లాలు, కుటుంబాలకు దూరంగా ఉంటూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులంతా బదిలీల కొరకు ఎదురుచూస్తున్నారు ఎన్నికల బదిలీల్లో భాగంగా సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి నల్లగొండ జిల్లాకు వచ్చేందుకు ప్రయత్నాలు చేపడుతున్నట్లు సమాచారం. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపై వచ్చిన వారే. ఈ క్రమంలో పాలన సజావుగా సాగాలంటే దూర ప్రాంతాల వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

రెవెన్యూ ఉద్యోగుల్లో టెన్షన్...

ఎన్నికలు కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో పూర్తిగా బదిలీలు సాగే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు రిటర్నింగ్ అధికారులుగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఉన్నారు. డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్‌డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆపై ఆఫీసర్లకు బదిలీ జరిగే అవకాశం ఉంది. దీంతో జిల్లా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా, సూర్యాపేట, ఉమ్మడి మహబూబ్ నగర్ , జనగామ, హైదరాబాద్, రంగారెడ్డి, తదితర జిల్లాలకు బదిలీపై వెళ్లిన రెవెన్యూ అధికారులు తిరిగి తమ స్థానాల కొరకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పైరవీల ప్రభావంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొందరు టెన్షన్ పడుతున్నారు. మారుమూల మండలాలతో పాటు ఇతర జిల్లాలకు కలెక్టరేట్‌లో ఆయా సెక్షన్ల ఇన్‌చార్జీలుగా, ఆర్‌డీఓ, ఇతర రెవెన్యూ కార్యాలయాల్లో సూపరెండెంట్‌లు పోస్టులకు బదిలీ చేస్తారనే గుబులుతో ఉన్నారు. కొందరు నలగొండ కలక్టరేట్‌తో పాటు ఇతర కార్యాలయాల్లో కీలక శాఖల్లోనూ ఏళ్లుగా తిష్టవేసి పనిచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినప్పటికీ సీట్లు వదలడం లేదు. ఇక కొందరు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకొని కోరుకున్న చోట కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి అధికారులకు బదిలీలు ఉండాలని సహచర ఉద్యోగులే కోరుతున్నారు.

ఇతర శాఖల్లోనూ....

రెవెన్యూతో పాటు సాధారణ పరిపాలన, విద్య వైద్యం, మున్సిపల్, గ్రామ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సాగునీటి, వ్యవసాయ, ట్రెజరీ, సహకార, పశు సంవర్థక, పౌరసరఫరాల, సంక్షేమ శాఖలతో పాటు ఇతర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు బదిలీలు ఉండనున్నాయి. దీంతో జిల్లా పరిధితో పాటు జోన్, మల్టీ జోన్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు అనుకూలమైన చోట పోస్టింగ్ కొరకు పోటీ పడుతున్నారు. మరోవైపు కొందరు అనారోగ్యం, ప్రత్యేక పరిస్థితుల్లోనూ బదిలీల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందోనని అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.

పోస్టింగ్ కొరకు పైరవీలు...

పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు పోస్టింగ్ కొరకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేస్తున్నారు.పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎస్ఐ, సీఐ, డీఎస్పీ వరకు ఎన్నికల సమయంలో చాలా మంది బదిలీపై వచ్చారు. అదే సమయంలో జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులు ఇతర జిల్లాలకు వెళ్లారు. కొందరు పోలీసు అధికారులు జిల్లాలోనే ఇతర మండలాలకు బదిలీ అయ్యారు.వారంతా మళ్లీ తమ పోస్టుల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే కొందరు పోలీసు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు, తమ బంధువులు, తెలిసిన వారితో పోస్టింగ్‌ల కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యేల సిఫారుసు మేరకు ప్రాధాన్యత ఇవ్వడంతో కొందరికి పోస్టింగ్‌లు దక్కాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులోనూ అదే సిఫారుసుల పద్ధతి కొనసాగుతుందా...లేదా అన్న విషయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పోలీసు శాఖతో పాటు ఎక్సైజ్, ఆర్‌టీఏ, ఫైర్, ఫారెస్టు వంటి యూనిఫాం సర్వీసులో ఉన్న అధికారులు సైతం మంచి పోస్టింగ్ కొరకు పైరవీలు చేసుకుంటున్నారు.



మోడల్‌టెస్టుతో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది

- జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్

నవతెలంగాణ-భువనగిరి

మోడల్‌టెస్ట్ వల్ల విద్యార్థికి విషయపరిజ్ఞానంతో పాటు అర్థవంతమైన అవగాహన ఏర్పడుతుందని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథులు తెలిపారు.ఆదివారం భువనగిరి బార్ అసోసియేషన్ హాల్‌లో జూనియర్ సివిల్ జడ్జి జేసీజే మోడల్‌టెస్టును వారు ప్రారంభించి మాట్లాడారు. మోడల్ టెస్టులు రాయడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఐలూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.లా చదివిన విద్యార్థులకు మోడల్ టెస్టులు రాసినచో ఉన్నతమైన ఉద్యోగాలు పరీక్షలలో రాణించవచ్చని వివరించారు.న్యాయవాదుల సమస్యల పరిష్కారంతో పాటు వారి రంగాలలో రాణించడానికి ఐలూ విశేష కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా కార్యదర్శి బొల్లేపల్లికుమార్, ఎండి హమీద్, ముదసాని చంద్రశేఖర్‌రెడ్డి, సుమలత పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.గతంలో 2007 నుండి 2009 వరకు అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా,ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి18వ లోక్ సభకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన శుభసందర్భంగా వారిని ఢిల్లీలోని అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బీవీ.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్లు అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి బీసీలకు కేటాయించాలి

- బీసీ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని బీసీ మహిళకు కేటాయించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్న బీమోజి నాగార్జున చారి, పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, రామకృష్ణ రాజులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీసీ భవన్ వద్ద బీసీ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణం బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. బీసీలకు సంబంధించి సరైన లెక్కలు లేక బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ 2007 ఏర్పడ్డ నాటి నుండి ఒక బీసీ మాత్రమే మార్కెట్ చైర్మెన్ అయ్యాడని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువ శాతం అగ్రకులాల నాయకులు మాత్రమే మార్కెట్ చైర్మెన్‌లు అయ్యారని. బీసీలు అన్ని రంగాలలో నష్టపోతున్నారన్నారు. ఈసారి మార్కెట్ చైర్మెన్ బీసీలకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నా బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని, అరకొర పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయని ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాలలో సబ్సిడీ లోన్లు అప్లై చేసుకున్న వారికి తక్షణమే లోన్లు సాంక్షన్ చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర చారి, కవిత, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దాల వెంకన్న యాదవ్, జయరాజు, రాయించు నరసింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు, టి ఎన్జీవో నాయకులు గంగపుత్ర సైదులు, రాష్ట్ర నాయకులు నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నల్లగంతులను నాగభూషణం, గుడిపాటి కోటయ్య, చేగొండి మురళీధర్, తోట యోగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, గుంజ నాగేందర్, పట్టాభి, నేలపోలు సుబ్బారావు, హరికిషన్, భీమర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వబడులు నిలబడాలి

- చదువుల్లో అంతరాలు పోవాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంతో పాటు చదువుల్లో ఉన్న అంతరాలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులపై ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు, కంకణాలగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగోని యాదయ్య సుగుణ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగ విరమణ వయస్సు రీత్యా వచ్చేదన్నారు.తోటి ఉపాధ్యాయుల,ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే యాదయ్య లాంటి ఉద్యమ నాయకులకు యూటీఎఫ్ ఉద్యమాల్లో మరింత బాధ్యత పెరిగిందన్నారు.ప్రజాఉద్యమాల్లో పని చేయాలంటే గొప్ప మనసు,సామాజిక స్పృహ,త్యాగం ఉండాలన్నారు.ఆ రెండు యాదయ్యకు ఉన్నాయన్నారు.ఉపాధ్యాయ ఉద్యమానికి మరిన్ని సేవలందించి తోటి ఉపాధ్యాయులకు అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేని సమస్యలను ఎదుర్కొంటున్నాయన్నారు.విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత ఇటు ప్రభుత్వంతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఓ గది. గదికి ఓ టీచర్ ఆ గదిలో 20 నుంచి 25 మంది పిల్లలు ఉండాలన్నారు. అప్పుడే పిల్లలకు చదువు నేర్పడం సాధ్యమవుతుంద న్నారు.ఆంగ్ల విద్యను కొనసాగిస్తూనే అన్ని పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ విద్యను ప్రారంభించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లను నియమించాలన్నారు.నిర్వహణ గ్రాంట్ పెంచాలన్నారు. ఎంఈఓ, ఉపఎంఈఓల పోస్టులను మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలన్నారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు డీఈవోలను నియమించాలన్నారు.యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎం.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం.దామోదర్,నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు,ఆ సంఘం జిల్లా నాయకులు బొమ్మగానిముత్యాలు,గోలి శ్రీనివాస్,దశరథ,పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకురాలికి గాయాలు



- ఆర్థికసాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

నల్లగొండలోని ఐకాన్ హాస్పిటల్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నల్గొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు. దేప అమృతారెడ్డిని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు ఒక లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.వైద్యులను మరింత మెరుగైన చికిత్స అందించాలని కోరారు.అదే ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న నల్గొండ వాసి గోపిచంద్‌ను తిప్పర్తి ఎల్విటి హోటల్ యజమాని వెంకన్నను పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.ఆయన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్యగౌడ్, నల్గొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్‌యాదవ్, నల్గొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, కార్యదర్శి బడుపుల శంకర్, బీరంగ గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏవీఎం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో 2001-2002 ఏవీఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 23 ఏండ్ల తర్వాత విద్యార్థులంతా కలవడంతో ఒకరినొకరు ఆనందం పంచుకున్నారు.దాదాపు 130 మంది విద్యార్థులు గెట్ టుగెదర్ లో కలిసిన నేపథ్యంలో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని పులకరించి పోయారు. సభాధ్యక్షులు ముఖ్యఅతిథి ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపి రెడ్డి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి స్థిరపడడం ఎంతో గర్వకారణమని అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ విద్యతో సమానంగా కొనసాగినప్పుడే ఏ విద్యార్థి అయినా భవిష్యత్‌లో ఎదిగి స్థిరపడడం ఖాయం అన్నారు. విద్యార్థులు తమ తమ పూర్వపు ఫొటోలు, ప్రస్తుతం ఉన్న ఫొటోలు, వారి చిరునామాలు, వారి హోదాలతో ముద్రించుకున్న పుస్తకాన్ని విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి ఆవిష్కరించారు. అంతకుముందు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులందరినీ పూలు చల్లుకుంటూ వేదికపైకి వినయ పూర్వకంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులందరూ పూర్వ విద్యార్థులందర్ని భవిష్యత్‌లో మంచి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ముక్తకంఠంగా ఆకాంక్షించారు. సామాజిక సేవలందించడంలో ముందడుగు వేయాలని కోరారు. ఉపాధ్యాయులందర్ని విద్యార్థులు శాలువాలు మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రతి ఉపాధ్యాయునికి ఒక మొక్కను బహూకరించారు భోజన విరమం తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు ఆటపాటలతో పరవశించిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.రాంరెడ్డి, పి.వెంకటనారాయణ, సిహెచ్ సత్యనారాయణ, ఎస్.మురళి, ఎం. రాములు, పి.శ్రీనివాస్,కె.భిక్షమాచారి, డీవీఎస్.రెడ్డి, బి.నర్సింహారెడ్డి, హైమావతి,సీహెచ్.గోపాల్, పి.నాగయ్య, పి.ఉప్పలయ్య, వై.అయోధ్య, బ్రహ్మచారి, కర్నాకర్‌రెడ్డి, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ నల్లగొండ టౌన్



హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగే రాష్ట్ర సదస్సులో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పిలుపునిచ్చారు.ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్యభవన్‌లో రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనిని 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుతో పాటు, ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మోడీ ప్రభుత్వం పదేండ్లుగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేసిందన్నారు.బడ్జెట్‌లో నిధులు తగ్గించడం కూలీల ను ఉదయం సాయంత్రం ఫొటోలు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామనడం, పనిని డోన్ యంత్రాలతో ఫొటోలు తీయడం ఆధార్‌కార్డు,జాబ్ కార్డు నెంబరు బ్యాంక్ అకౌంట్లను ఆన్లైన్ చేస్తేనే వేతనాలు చెల్లిస్తామని, అనేక రకాలుగా కూలీలను పనికి దూరం చేసిందని చెప్పారు.చేసిన పనికి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాలను వేధించిందని విమర్శించారు.కాంట్రాక్టర్లకు ఇచ్చే మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పెంచి కేటాయించిన నిధులను డైవర్ట్ చేశారని చెప్పారు.తిరిగి మూడోసారి అధికారంలోకి రావడంతో గ్రామీణ ఉపాధి చట్టానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.వెంటనే కార్మికులతో పాటు, ఉపాధి హామీలు పనిచేసే సిబ్బంది ఉద్యమాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. 0న జరిగే రాష్ట్ర సదస్సుకు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతపల్లి లూర్దుమారయ్యమన్నెంభిక్షం, పెద్దులు, మల్లం మహేష్, రొండి శ్రీనివాస్,పెరిక విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచని పెద్దవాగు కల్వర్టు నిర్మాణపనులు

- వర్షాల కోసం ఎదురు చూస్తున్నట్టు కాల్వ కల్వర్టు పనులు
- ఐదు నెలలు గడుస్తున్నా ప్రారంభం కానీ నిర్మాణ పనులు

నవతెలంగాణ-మోటకొండూరు



మోటకొండూర్ మండలంలోని సికిందర్‌నగర్ గ్రామ సమీపంలోని పెద్దవాగులో ఐదునెలల ముందు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మాణానికై కాంట్రాక్టు కుదిరి నిర్మాణం కోసం ఇసుక, కంకర, నిర్మాణానికి అవసరమైన వాటిని సేకరించి వాగు పై భాగంలో నిల్వ ఉంచారు. వేసవిలో పనిలో కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని గడువును నిర్ణయించుకున్న తిరిగి వర్షాకాలం సమీపిస్తున్న ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి.నిర్మాణం కోసం తెచ్చిన మెటీరియల్ కాల్వ మధ్యలో ఉండడంతో వర్షాకాలం కాబట్టి హటాత్తుగా వచ్చే వర్షానికి వృథాగా కాల్వలో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్షం కారణంగా ప్రజాధనం వృథా అయ్యే ప్రమాదముంది. కల్వర్టు నిర్మాణం పూర్తయితే ఈ సారి పంటకు సాగునీటి ఇబ్బంది తగ్గేది. జనాలకు అవసరం ఉండే ప్రాజెక్టులను కొనసాగించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇలా ప్రజాసొమ్మును నిరుపయోగంగా వృథా చేయడం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్ష

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.భువనగిరి పట్టణ కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్, నవభారత్ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరి స్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాలను కలెక్టర్ హనుమంతు కె.జెండగే పరీక్ష తీరును పరిశీలించారు. మొత్తం 9 పరీక్షాకేంద్రాల్లో పరీక్షకు 3349 మంది అభ్యర్థుల గాను 2538 అభ్యర్థులు (75.78శాతం) హాజరయ్యారు.811 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షకు గైరాజరయ్యారని తెలిపారు.పరీక్షాకేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.అభ్యర్థులంతా సమయానికి వచ్చి పరీక్షకు హాజరయ్యారన్నారు.

ఐలూ ఆధ్వర్యంలో జేసీఎల్ మోడల్ టెస్ట్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ బార్ అసోసియేషన్ నందు ఆదివారం ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య మాట్లాడుతూ మోడల్ పరీక్ష ఈనెల జరగబోయే జూనియర్ సివిల్‌జడ్జి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు టైం మేనేజ్మెంట్ తెలుస్తుందని, విజయఅవకాశాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఐలూ జిల్లా నాయకులు పి.బ్రహ్మాచారి, డి.నర్సాజీ, బారాసోసియేషన్ సభ్యులు స్వామిదాస్, జనిగల లక్ష్మయ్య, వేములకొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

- అధికారులు తప్పక హాజరు కావాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్, శాసన మండలి ఎన్నికలు ముగియడంతో ఎన్నికల సంఘం కోడ్ ఎత్తివేయడం జరిగిందని, జిల్లాతో పాటు అన్ని మండలంలో తహశీల్దార్ల కార్యాలయాల్లో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా చేపట్టాలని, ఇట్టి సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.



'తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు'

నవతెలంగాణ-సూర్యాపేట

నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)ను హైదరాబాద్‌లోని అతని నివాసంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వల్లాల సైదులు యాదవ్, లింగాల సైదులు, నంద్యాల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాయగిరి మినీ ట్యాంక్‌బండ్ వద్ద భక్తుల సందడి

- సెల్ఫీలు దిగుతూ కాలక్షేపం చేసిన భక్తులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ తిరుపతి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు మినీట్యాంక్ బండ్ రాయగిరి వద్ద సరదాగా కుటుంబ సభ్యులతో సేద తీరారు. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. రాయగిరి కమాన్ నుంచి యాదాద్రి దేవాలయం వరకు భక్తులు రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్ల వద్ద సేదా తీరారు. ఇటీవల కాలంలో యాదాద్రి జిల్లాలో భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణగిరి దేవాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం, వాడయి గూడెం పరిధిలో సురేంద్రపురి దేవాలయం ఉండటంతో యాదాద్రి జిల్లా టెంపుల్ సిటీగా భక్తులతో కిటికీతలాడుతుంది. భువనగిరి బస్టాండ్ పరిసర ప్రాంతాల నుంచి యాదాద్రి బస్టాండ్ పరిసర ప్రాంతాల వరకు ఎదురు చూసిన భక్తులు కనబడుతున్నారు. ఆహ్లాదకరంగా రాయగిరి మినీ ట్యాంక్ బండ్ యాదాద్రి దేవాలయానికి వచ్చే భక్తులకు రాయగిరి వద్ద చెరువు మినీ ట్యాంక్బండ్ ఉండడంతో భక్తులు ఆ ప్రదేశంలో సేద తీరుతు, తమ వెంట తీసుకువచ్చిన టిఫిన్లను పలహారాలను భుజిస్తున్నారు. గుర్రపు జట్కా బండి ఎక్కుతూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్నారు.



జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో 'రేస్' ప్రభంజనం

నవతెలంగాణ-కోదాడరూరల్





పట్టణంలోని రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ ఆదివారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కోసం జరిగిన జేఈఈ అడ్వాన్స్డ్ ఎంట్రన్స్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన సిహెచ్ రోహన్1160, ఎం వెంకటేష్ 1172, కె జాషువా స్టాలిన్ 2016, బి వీరేందర్ 1340, సిహెచ్ రమ్య 2595, డి ఈశ్వర్ 2,997, జి హర్షిని 4145, ఆర్ శ్రీ నిత్య 8975, ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను గత ఎనిమిది సంవత్సరాల నుండి రేస్ అకాడమీ నుండి ఐఐటి, ఎన్ఐటి, కళాశాలలో ఎందరో విద్యార్థులు సీట్లు పొందే విధంగా విద్యనందిస్తూ మొన్న ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఈఏపిసెట్ ఫలితాలలో కూడా రేస్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక అక్రమ రవాణాపై నాకు సంబంధం లేదు



- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-శాలిగౌరారం

ఇసుక అక్రమ రవాణాతో తనకు సంబంధం లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.ఆదివారం శాలిగౌరారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.శాలిగౌరారం మండలం పరిధిలో వంగమర్తి ఇటుకులపాడు మూసి ఏరులో ప్రభుత్వ అనుమతితో ఇసుక రవాణా జరుగుతుందన్నారు.ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కోసం తీసుకెళ్తున్నారని తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల బోర్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని, ఎవరైనా నష్టపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ టి ఎస్ఎండీసీ అధికారులకు ఆయన ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారన్నారు.భూగర్భ జలాలు అడుగంటే విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఇసుక రవాణా పై చెప్పిన మాటలకు కట్టుబడి ఉంటానని తెలిపారు.ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలనాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు

నవతెలంగాణ-మఠంపల్లి

ఈ నెల 11న జూన్‌నగర్ మండలం శ్రీనివాసపురంలో జరిగే సీపీఐ(ఎం) శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, కి కోటయ్య, పొడి చెట్టు రాము, బి సుబ్బయ్య, డి హరియా తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

- 16899 కు... 13616 మంది హాజరు
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆదివారం నల్గొండ జిల్లాలో నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షల ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, అన్ని పరీక్షాకేంద్రాలలో పరీక్షల సవ్యంగా జరిగిందని తెలిపారు.ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష మధ్యాహ్నం 1:00గంటకు ముగిసిందని చెప్పారు.జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు 47 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా,పరీక్షలు రాసేందుకు జిల్లా నుండి 16,899 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు 13616 మంది హాజరయ్యారని, 3283 మంది గైర్హాజరయ్యారని, పరీక్షకు హాజరైన వారి శాతం 80.57గా ఉన్నట్లు వెల్లడించారు. పరీక్షల సక్రమ నిర్వహణకు గాను తనతో పాటు ఎస్పీ చందనా దీప్తి బందోబస్తును పర్యవేక్షించారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అలాగే జిల్లాలోని సీనియర్ అధికారులు సైతం పరీక్షను పర్యవేక్షించినట్లు తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించినందుకు గాను ఆమె అధికారులను, సిబ్బందిని అభినందించారు.

పరీక్షాకేంద్రాల తనిఖీ...

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రారంభమైన వెంటనే ఉదయం కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీఓఆ కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్షాకేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, హాజరైన అభ్యర్థు లు, గైర్హాజరైన వారి వివరాలు, ఇతర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా దేవరకొండ రోడ్‌లో ఉన్న సందీప్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని, అలాగే సెయింట్ ఆల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర తనిఖీ చేసి గ్రూప్ -1 పరీక్షలను పర్యవేక్షించారు. ఈ తనిఖీలో నల్గొండ ఆర్డీఓ రవి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



లక్ష్మీనరసింహుని దర్శించుకున్న జిల్లా ప్రిన్సిపల్ జడ్జి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహున్ని ఆదివారం సూర్యాపేట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎస్.గోవర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవస్థాన పాలక వర్గం, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందచేసినారు. వీరికి దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్‌లు శ్రీ స్వామివారి మెమొంటోనీ అందజేశారు. వీరివెంట హుజూర్నగర్ సబ్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు ఉన్నారు.

పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో దేపశ్యాంసుందర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పగిళ్ల శ్రీనివాస్ కుమార్తె కుమారుడు నూతన వస్త్ర అలంకరణ ఆదివారం నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ పాల్గొని నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమ ంలో ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్ మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నర్సింహ్మా గౌడ్,బుర్ర ముత్యాలుగౌడ్ మాజీ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి హరిప్రసాద్ సంఘం సభ్యులు కలగోని జంగయ్య గౌడ్,బుర్ర రాకేష్,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం చోరీ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం పాలెం గ్రామం నుండి హైదరాబాదుకు TS-08-jj-8887 నెంబరు గల బొలేరో కారులో బయలుదేరి చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున రెండున్నర గంటల ప్రాంతంలో కొద్దిసేపు విశ్రాంతి కొరకు నేషనల్ హైవే ప్రక్కన గల సర్వీస్ రోడ్డులో కారు పక్కకు ఆపుకొని కారు డోర్లు లాక్ చేసుకుని అందరూ అందులోనే నిద్రించుచుండగా మూడు గంటల 45 నిమిషాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ముఖానికి గుడ్డలు కట్టుకొని ఆకస్మాత్తుగా పెద్ద బండరాయితో కారు అద్దాలు పగలగొట్టి అందులో నిద్రించుచున్న వారిపై రాళ్లతో దాడి చేసి ఐదు తులాల బంగారాన్ని దోచుకుని పారిపోయారు. బాధితురాలు పల్లెపు శృతి ఫిర్యాదు మేరకు ఎస్సై సైదాబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనాస్థలాన్ని సందర్శించిన ఎస్పీ

సంఘటనాస్థలాన్ని నల్గొండ ఎస్పీ చందన దీప్తి,నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి సందర్శించారు. కేసును త్వరితగతిన చేదించాలని పోలీసులకు సూచించారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా కందుల మధు

నవతెలంగాణ-కోదాడరూరల్



తెలంగాణ మలమానాడు జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కందుల మధు ఎన్నికైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం హైదరాబాదులోని తార్నాకలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో ఆయనకు తెలంగాణ మాల మాహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పివి రావుల మార్గంలో అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడాలని ఆయన సూచించారు. తనను జిల్లా అధ్యక్షులుగా నియమించడం ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు .నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు కి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ తీర్థపుచ్చుకోనున్న చాంద్‌ఖాన్



నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ నాయకులు ఎండి చాంద్‌ఖాన్ త్వరలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాడని ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు నాయకులు తమ అహంకారంతో పార్టీని నాశనం చేశారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతానని తెలిపారు.అందులో భాగంగా కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తాను కలిశానని వివరించారు.